"క్రైస్తవులు ఒకే మనస్సుతో కలిసి పనిచేస్తే, ఒకే శక్తి (పరిశుద్ధాత్మ)
మార్గదర్శకత్వంలో, ఒకే లక్ష్యాన్ని సాధించుటకై ముందుకు సాగితే వారు
ఈ ప్రపంచాన్ని కదిలించగలరు"
(సంఘమునకు సాక్ష్యాలు 9:221)



మరింత తెలుసుకోవడానికి, సందర్శించండి:
onevoice27.org

ONEVOICE27
MISSION FOR ALL

Seventh-day Adventist Church | HopeChannel | AWR360° | ADVENTIST REVIEW | ESM | SHARING hope



# ONEVOICE27

## MISSION FOR ALL

## HYDERABAD METRO SECTION
### OF SEVENTH-DAY ADVENTISTS - HYD.

వర్షమును హిమమును ఆకాశమునుండి వచ్చి అక్కడికి ఏలాగు మరలక భూమిని తడిపి విత్తువానికి విత్తనమును భుజించు
వారికి ఆహారమును కలుగుటకై అది చిగుర్చి వర్ధిల్లునట్లు చేయునో ఆలాగే నా నోట నుండి వచ్చు వచనము ఉండును
నిష్ఫలముగా నా యొద్దకు మరలక అది నాకు అనుకూలమైనదాని నెరవేర్చును నేను
పంపిన కార్యమును సఫలము చేయును.
-యెషయా 55:10,11

# ఒకేస్వరం27

## అందరికీ సువార్త సేవ

# ఒకేస్వరం27

## అందరికీ సువార్త సేవ

వర్షమును హిమమును ఆకాశమునుండి వచ్చి అక్కడికి ఏలాగు మరలక భూమిని తడిపి విత్తువానికి విత్తనమును భుజించు వారికి ఆహారమును కలుగుటకై అది చిగుర్చి వర్ధిల్లునట్లు చేయునో ఆలాగే నా నోట నుండి వచ్చు వచనము ఉండును నిష్ఫలముగా నా యొద్దకు మరలక అది నాకు అనుకూలమైనదాని నెరవేర్చును నేను పంపిన కార్యమును సఫలము చేయును. -యెషయా 55:10,11

మనము పిలువ బడ్డాము. నిత్యసువార్త భూనివాసులకు, అనగా ప్రతి జనమునకును ప్రతి వంశమునకును ఆయా భాషలు మాటలాడువారికిని ప్రతి ప్రజకును చేరవలసి ఉంది. ఇది దేవుని ఆదేశం.

ప్రజల అరచేతుల్లో మీడియా ఉన్నందుచేత, ప్రజలు జీవించే చోట సంఘము ప్రకటించాలి సువార్త ప్రపంచవ్యాప్తంగా ఉన్న హృదయాలను, గృహాలను మరియు సమాజాలను మారుస్తుంది.

ఒకేస్వరం27 దర్శనాన్ని క్రియగా మారుస్తుంది. సెప్టెంబర్ 2027 నాటికి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న సంఘము మొత్తం సువార్త సేవలో ఐక్యమౌతుంది. ప్రతి సంఘ సభ్యుడు, బల్లపై కూర్చున్న వారి నుండి బలిపీఠం వెనుక నుండి బోధించే వారి వరకు అన్నీ ఎడ్వెంటిస్ట్ మీడియా మంత్రిత్వ శాఖలు ఒకే ఉద్దేశ్యం కోసం ఏకమవుతున్నాయి. సువార్త సేవ ప్రపంచ సంఘము ఒకే స్వరంలో మాట్లాడినప్పుడు, ప్రపంచం దానిని వింటుంది. మన ప్రధాన సందేశం: యేసుక్రీస్తు లేఖనముల ద్వారా బయలుపరుచబడిన మెస్సీయ, రానున్న రాజు.

### మీడియా (మాధ్యమం) అవకాశాలు :

ప్రపంచవ్యాప్తంగా ఉన్న 8.1 బిలియన్ల ప్రజలలో 63% మందిని డిజిటల్ వేదికలు చేరుకుంటున్నాయి. 1,80,000కు పైగా ఉన్న ఎడ్వెంటిస్ట్ విశ్వాస సమాజాలు, వాటితో పాటు ఎడ్వెంటిస్ట్ మీడియా నెట్‌వర్క్‌ల విస్తృత పరిధి సహాయంతో, మనం యేసు లోని నిరీక్షణను ప్రపంచానికి అందించగలం.

### ఆధ్యాత్మిక అత్యవసరత:

2027 వ సంవత్సరం, యేసు బాప్తిస్మం పొంది, పరిశుద్ధాత్మ ద్వారా అభిషేకింపబడి, మరియు తన పరిచర్యను ప్రారంభించి 2,000 సంవత్సరాలు పూర్తియగుటను సూచిస్తుంది (లూకా 3:21-22).

సువార్తను ప్రకటించడం మరియు "బాధించబడినవారికి విముక్తి కలిగించడం" అనే ఆయన సువార్త పనియే మన లక్ష్యంగా కొనసాగుతోంది (లూకా 4:18).

### వ్యూహాత్మక ఏకీకరణ:

ఎడ్వెంటిస్ట్ సంఘపు 2025-2030 వ్యూహాత్మక ప్రణాళికకు చెందిన నాలుగు స్తంభాలను ఒకేస్వరం27 ప్రతిబింబిస్తుంది: దేవునితో సహవాసం, క్రీస్తులో గుర్తింపు, పరిశుద్ధాత్మ ద్వారా ఐక్యత, అందరికీ సువార్త సేవ.



## 1 ప్రణాళిక పథకం

సెప్టెంబర్ 2027 : ఎడ్వెంటిస్ట్ సంఘం సమయం, సందేశం మరియు ప్రపంచవ్యాప్త ప్రచారంలో ఐక్యంగా ఉంటుంది. ఈ ప్రయత్నం ప్రతి సభ్యునికి వికేంద్రీకరించబడుతుంది మరియు సందర్భోచితంగా ఉంటుంది. ఐక్యత ఏకరూపతను అధిగమిస్తుంది.

అన్ని మీడియాలు : ప్రతి వేదిక ఒక అవకాశంగా మారుతుంది. సోషల్ మీడియా నుండి ప్రచురణకు. రేడియో నుండి దూరదర్శిని. ప్రతి పరిచర్య క్రీస్తును ప్రకటిస్తుంది మరియు ప్రజలను స్థానిక సంఘములకు అనుసంధానం చేస్తుంది. ఎల్లెన్ వైట్ సలహా నిజమవుతుంది: "ప్రతి పనివారు... ప్రజలు ఉన్నచోటనే చేరుకోవడానికి అధ్యయనం చేస్తూ, ప్రణాళికలు వేస్తూ, పద్ధతులను రూపొందిస్తూ ఉండాలి. (ఎవాంజెలిజం, పేజీ 122). ముద్రణ, స్వరం, కలం: అన్నీ ప్రజలను యేసు వద్దకు తీసుకురావడానికి స్థానిక సంఘాలతో ఐక్యమౌతాయి.

మెస్సీయ - అభిశక్తుడు : ఒకేస్వరం27 యొక్క ప్రధాన సందేశం క్రీస్తులో దొరికే నిరీక్షణ ఆయన జీవితమును గూర్చి ప్రవక్తలు ప్రవచించిరి, ఆ ప్రవచనము క్రీస్తు జీవితములో, ఆయన సేవ పరిచర్యలలో నెరవేర్చ బడినది. ఆయన త్వరలో రాబోతున్నాడనే నిరీక్షణ నేడు మనకు స్వేచ్ఛను, స్వస్థతను మరియు నిరీక్షణను ప్రసాదించగలదు.



## 2 సిద్ధపాటు

ప్రార్థన కార్యక్రమాల ద్వారా శక్తి పొందడం : దేవుని ప్రజలు పరిశుద్ధాత్మ సన్నిధి మరియు శక్తి కొరకు వేడుకుంటూ బలిపీఠం వద్దకు తిరిగి వచ్చినప్పుడు, మనం సజీవుడైన క్రీస్తు ప్రసన్నతను అనుభవిస్తాము. ఆన్‌లైన్‌లో మరియు ముఖాముఖిగా, దైవిక అనుభవం ద్వారా పరివర్తన జరుగుతుంది.

యుగయుగాల ఆకాంక్ష నుండి ప్రేరణ : ఎలెన్ వైట్ మనలను "ప్రతిరోజూ క్రీస్తు జీవితాన్ని ధ్యానిస్తూ ఒక గంట ఆలోచనాత్మకంగా గడపమని" ఆహ్వానిస్తున్నారు (యుగయుగాల ఆకాంక్ష, పేజీ. 83). ఆయనతో మన సంబంధం ఎదుగుతున్నప్పుడు, మన కుటుంబాలు మరియు సంభాషణలు మార్పు చెందుతాయి. మనం వారి కథలను పంచుకుంటాము మరియు ప్రేమతో సేవ చేస్తాము, ఇతరులను "వచ్చి చూడమని" (యోహాను 1:39) ఆహ్వానిస్తాము.

ప్రవచనాత్మక గ్రంథాలను అధ్యయనం చేయమని పిలుపు : దానియేలు గ్రంథం క్రీస్తు మొదటి రాకడను ప్రధానంగా ప్రకటిస్తుంది. ప్రకటన గ్రంథం ఆయన రెండవ రాకడను ప్రకటిస్తుంది. సభ్యులు మరియు కాపరులు ఈ క్రీస్తు-కేంద్రీకృత ప్రవచనాలను అధ్యయనం చేయడానికి, బోధించడానికి మరియు ధ్యానించడానికి ఆహ్వానించబడతారు, దీనికి తోడుగా 'మహా సంఘర్షణ'ను చదవడం కూడా తోడ్పడుతుంది.

## 3 ఉద్దేశ్యం

సంఘ సమీకరణ : సభ్యులందరూ సంపూర్ణంగా పాలుపంచుకోవాలని మనమందరం పిలువబడ్డాము. త్రిదూత వర్తమానాలు ప్రకటించడానికి, స్థానిక సంఘాలు మరియు సంఘ సంస్థలు ఐక్యంగా, సాధ్యమైన అన్ని మాధ్యమాలను మరియు అన్ని మార్గాలను ఉపయోగించి పనిచేయాలి. "మన సంఘ సభ్యులైన స్త్రీపురుషులు ఈ పనికి ఏకమై, పరిచారకులు మరియు సంఘాధికారులతో తమ ప్రయత్నాలను ఏకం చేసే వరకు ఈ భూమిపై దేవుని కార్యం ఎప్పటికీ పూర్తికాదు" (సువార్త సేవకులు, పేజీ. 352).

ONE VOICE 27

బైబిల్ అధ్యయన అభ్యర్థనలు : ప్రతి సంఘం ఒక బైబిల్ పాఠశాలగా మారాలని పిలువబడింది. సభ్యులు దానియేలు మరియు ప్రకటన గ్రంథంతో సహా లేఖనాలను అధ్యయనం చేయడానికి ఇతరులను ఆహ్వానించాలని, మరియు మీడియా సువార్త కార్యక్రమాల ద్వారా చేరుకున్న ప్రజల కోసం బైబిల్ అధ్యయనాలను నిర్వహించాలని ప్రోత్సహించబడతారు.

కోతకాల కార్యక్రమాలు : ఒకేస్వరం27 సెప్టెంబర్ 2027లో ముగియనున్నది. ఈ కార్యక్రమాలు గృహాలలో, సంఘాలలో మరియు ప్రభావిత కేంద్రాలలో నిర్వహించబడతాయి. కుటుంబ సభ్యులు, స్నేహితులు, వీక్షకులు మరియు శ్రోతల జీవితాన్ని మార్చే యేసు యొక్క బోధనలతో పాలుపంచుకోవడానికి మన ద్వారాలు తెరిచి అనుమతించాలి.



మన లక్ష్యం క్రీస్తు కొరకు శిష్యులను తయారు చేయడమే. త్వరలో రానవైయున్న రెండవ రాకడకు ప్రజలను సిద్ధపరచడమే (ప్రకటన 14). త్రిదూతల వర్తమానమైన నిత్యరాజ్యసువార్తను ప్రకటించుటకు ఇదియే సమయం. సంఘముగా మనము పిలువబడినది బైబిల్ నందు స్థిరపడుటకును సువార్త పనిమీద లక్ష్యము కలిగియుండుటకు.

నిరాశలో కూరుకుపోయి, నిరీక్షణ కోసం తపిస్తున్న ఈ లోకానికి యేసు నామాన్ని చాటిచెప్పడానికి మనం ఒకేస్వరంతో మాట్లాడాలి. ఇదే మన పిలుపు. జీవితాలను, సమాజాలను నిత్యత్వం కోసం రూపుదిద్దే ఒక ఉద్యమంలో భాగస్వాములవడానికి మీరు సిద్ధమేనా?